



Registered No : APTEL/25/APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక






ఆదివారం 16-08-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :2 | సంచిక :59 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

# స్వాతంత్ర్య వేళ అభివృద్ధి సంకల్పం

- ఎర్రకోటపై మోదీ.. వికసిత్ భారత్ లక్ష్యం
- దేశ నిర్మాణమే ధ్యేయం.. చంద్రబాబు సంకల్పం
- గోల్కొండపై రేవంత్.. తెలంగాణ ప్రగతి పథం
- ఆత్మనిర్భర భారత్ దిశగా కీలక అడుగులు
- రైతు, మహిళా సంక్షేమానికి పెద్దపీట



**న్యూస్ డెస్క్, 15 ఆగష్టు (ఇది కద నిజం):** భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందన్నారు ప్రధాని నరేంద్ర మోదీ . సరికొత్త తీర్మానాలతో సరికొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతోందని.. గతంలో బలహీన దేశంగా ఉన్న భారత్ 12 ఏళ్ల తర్వాత వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థగా మారిందన్నారు. కొత్త ఉత్సాహంతో వికసిత్ భారత్-2047 లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసి ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలోని ప్రతి హృదయం వందేమాతరం నినాదంతో ధ్వనిస్తోందన్నారు ప్రధాని. దేశవ్యాప్తంగా ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురుతోందన్నారు. ఎందరో వీరుల బలిదానాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని. ఎర్రకోట వద్ద తొలిసారిగా వందేమాతరం గీతాన్ని ఆలపించామన్నారు.

సంకల్పం దృఢంగా ఉంటే కఠిన సవాళ్లను సునాయాసంగా ఎదుర్కోవచ్చన్నారు ప్రధాని మోదీ. 'ఆత్మనిర్భర భారత్ సాధనే మన లక్ష్యం.. ఆత్మ విశ్వాసం పెంచుకోవడంతోపాటు స్వయం సమృద్ధి సాధించాలి. వోకల్ ఫర్ లోకల్ నినాదంతో ముందుకెళ్తున్నాము. మనం పెద్ద కలలు కనాలి.. దృఢ సంకల్పంతో ముందుకెళ్లాలి. ప్రపంచం భారత్ చారిత్రక విజయాలవైపు చూస్తోంది. నా దేశ యువకులు, మహిళలు, రైతులు, శ్రామికులపై నాకు భరోసా ఉంది.. త్వరలోనే మరికొన్ని సంస్కరణలు తీసుకురాబోతున్నాము. భారత ప్రజల్ని భయపెట్టడం వల్ల ఆనందం పొందాలని కొందరు చూస్తున్నారు.. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ఎరువులు దొరకవు అన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా దేశానికి లోటు రానివ్వలేదు. భారత్ తన సామర్థ్యంతో ముందుకు వెళుతోంది. అలాగే 25 కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేశాము' అన్నారు ప్రధాని మోదీ.

2 లో



# నేల నుంచి మంటలు

- గోమియాలో వింత ఘటనతో భయాందోళనలు
- భూగర్భ వాయువుల లీకేజీపై అనుమానాలు
- రంగంలోకి దిగిన నిపుణుల బృందం
- మంటల వెనుక అసలు కారణమేంటి?
- సమీపంలోనే ఒఎన్జీసీ గ్యాస్ ప్రాజెక్టు
- ప్రజలు దూరంగా ఉండాలని అధికారులు

2 లో

# దేశ నిర్మాణమే ధ్యేయం.. చంద్రబాబు సంకల్పం

- 20 ఏళ్ల లక్ష్యంతో ఏపీని ముందుకు
- దేశమే బాధ్యతగా ముందుకు సాగాలి
- పునర్నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- వికసిత్ భారత్‌కు ఏపీ బలమైన రాష్ట్రం



2 లో

**న్యూస్ డెస్క్, 15 ఆగష్టు (ఇది కద నిజం):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాయపూడి పరేడ్ గ్రౌండ్స్‌లో తొలిసారిగా నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు జాతీయజెండాను ఎగుర వేశారు. అనంతరం రాష్ట్ర ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఎంతోమంది మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు చంద్రబాబు. దేశ, రాష్ట్ర భవిష్యత్తును గొప్పగా నిర్మించడమే మహనీయుల త్యాగాలకు నిజమైన నివాళి అని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరి చేతిలో జాతీయ జెండా ఉండాలి.. గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలన్నారు. స్వాతంత్ర్య సమరంలో తెలుగు నేలకు ముఖ్య పాత్రం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ దేశం మనకు హక్కులు, గుర్తింపు, గౌరవం ఇచ్చిందనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- తెలంగాణ ప్రగతికి వేగం పెంచేలా
- నీటి హక్కులపై రాజీ లేదన్న సీఎం
- ఆడబిడ్డల ఆర్థిక సాధికారతకు పెద్దపీట
- తెలంగాణను అగ్రగామిగా తీర్చిదిద్దుతాం



2 లో

**న్యూస్ డెస్క్, 15 ఆగష్టు (ఇది కద నిజం):** తెలంగాణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలుఘనంగా జరిగాయి. జిల్లాల్లో ఇన్‌చార్జి మంత్రులు పతాకావిష్కరణ చేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గోల్కొండ కోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తొలిసారిగా వందేమాతరం గీతాలాపన చేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన సీఎం.. రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

గోల్కొండ కోట వేదికగా నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి తన ప్రభుత్వ 32 నెలల పాలనలో చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన పురోగతిని వివరించారు. ప్రభుత్వం చేసిన కృషి ఫలితాలు ఇప్పుడిప్పుడే స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు.

# పల్లీ పట్టీలపై షాకింగ్ తనిఖీలు




2 లో

- గడువు ముగిసిన పదార్థాలతో చిక్కీలు
- ఫుడ్ సేఫ్టీ దాడుల్లో ఇద్దరి అరెస్ట్
- రూ.4 లక్షల నాసిరకం సరుకు స్వాధీనం

# ఇండోనేషియాలో భారీ భూకంపం



2 లో

- ఫ్లోరెస్ దీవిని కుదిపేసిన పెను భూకంపం
- శిథిలాల కింద చిక్కుకున్న పలువురు
- సునామీ హెచ్చరికతో తీరప్రాంతాల్లో అలర్ట్
- రోడ్లు ధ్వంసం.. సహాయక చర్యలకు ఆటంకం
- ముమ్మరంగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

# మోడీ ఫొటోపై పీసీసీ చీఫ్ ఫైర్

- ఫొటోల కోసం రాజకీయాలు వద్దన్న మహేశ్
- బీజేపీ డిమాండ్‌పై ఘాటు విమర్శలు
- విభజన హామీలపై దృష్టి పెట్టండి
- కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచన
- ప్రజా సమస్యలే కాంగ్రెస్‌కు ప్రాధాన్యం
- రేషన్ కార్డులపై ముదురుతున్న రాజకీయ పోరు



2 లో

# కాంగ్రెస్ చేరికలపై రాజగోపాల్ రెడ్డి ఫైర్

- పాత నేతలకు ప్రాధాన్యం తగ్గిందంటూ వ్యాఖ్యలు
- వచ్చినోళ్లకు.. చేర్చుకున్నోళ్లకు బుద్ధి లేదంటూ ఫైర్
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికలపై అభ్యంతరం
- పోచారం, దానం చేరికలపై ఘాటు వ్యాఖ్యలు
- మహేశ్ హెచ్చరికకు రాజగోపాల్ కౌంటర్
- చేరికలపై రేవంత్ ఆలోచించాలంటూ సూచన



2 లో

# వందేమాతరంపై వివాదం

- సోనియా తీరుపై దుమారం
- కాంగ్రెస్‌పై విపక్షాల ఫైర్
- జాతీయ గేయంపై రచ్చ
- సోనియా వ్యాఖ్యలపై చర్చ
- వీడియోతో రాజకీయ వేడి



2 లో

**న్యూస్ డెస్క్, 15 ఆగష్టు (ఇది కద నిజం):** దేశ 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ కాంగ్రెస్ అగ్రనేత, సీపీపీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం 'వందేమాతరం' గీతాలాపన జరుగుతుండగా.. ఆమె గేయాన్ని మధ్యలో ఆపాలంటూ అభ్యంతరం వ్యక్తం చేసిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో కలకలం రేపుతున్నాయి. జాతీయ గేయం కొనసాగుతుండగానే సోనియా గాంధీ 'ఆపండి' అంటూ చేతులతో సైగలు చేయడం, పక్కనే ఉన్న మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలతో అసహనంగా వాదించడం, ఆ వెంటనే నిర్వాహకుడిని పిలిచి గీతాన్ని నిలిపివేయాలని ఆదేశించినట్లు ఉన్న వీడియో వైరల్‌గా మారింది.

# తిరంగా యాత్రకు అడ్డంకులు

- దేవేంద్రనాథ్ మహతో అరెస్ట్?
- రాంచీలో పోలీసుల మోహరింపు
- విద్యార్థులతో పోలీసుల వాగ్వాదం
- తిరంగా యాత్రపై ఆంక్షలు
- మహతోకు స్వల్ప గాయాలు
- నిరుద్యోగుల ఆందోళన తీవ్రం



2 లో

**న్యూస్ డెస్క్, 15 ఆగష్టు (ఇది కద నిజం):** జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, జేఎస్ఎస్సీ ఉద్యోగ నియామక పరీక్షల్లో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ రోజు విద్యార్థులు, అభ్యర్థులు తిరంగ యాత్రకు పిలుపునిచ్చారు. దీంతో విద్యార్థి నాయకుడు, జేఎల్‌కేఎం నేత దేవేంద్ర నాథ్ మహతోను పోలీసులు ఆసుపత్రి నుంచి బయటకు రాకుండా అడ్డుకోవడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గత 14 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న ఆయన, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ..

# దేశ ప్రగతిపై ఖర్గే ఫైర్

- 90 శాతం క్రెడిట్ కాంగ్రెస్‌దే
- బీజేపీపై ఖర్గే తీవ్ర విమర్శలు
- నెహ్రూ సేవలను గుర్తుచేసిన ఖర్గే
- మోదీ సర్కార్‌పై ఘాటు వ్యాఖ్యలు
- యువత సమస్యలపై ఖర్గే ఆగ్రహం




2 లో

**న్యూస్ డెస్క్, 15 ఆగష్టు (ఇది కద నిజం):** ఆధునిక, ప్రజాస్వామిక, లౌకిక భారతదేశ నిర్మాణానికి పునాది వేసింది కాంగ్రెస్ పార్టీయేనని, ప్రస్తుత దేశాభివృద్ధిలో 90 శాతం కాంగ్రెస్ పార్టీ కృషియే ఉందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. నెహ్రూ ఐఐటీలు, ఐఐఎంలు, పీఎస్‌యూలను స్థాపించి దేశాన్ని ప్రగతిపథంలో నడిపించారని, లాల్ బహదూర్ శాస్త్రి హరిత, శ్వేత విప్లవాలకు బాటలు వేశారని, ఇందిరా గాంధీ సైనిక పాటవాన్ని పెంచి బంగ్లాదేశ్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించడంతో పాటు సిక్కింను భారత్‌లో విలీనం చేశారని గుర్తుచేశారు. ఇంత చేసినా కాంగ్రెస్ నేతలకు ఎన్నడూ అహంకారం లేదని, కానీ ప్రస్తుత పాలకులు కేవలం పేర్లు మారుస్తూ తామే అంతా చేశామంటూ ఎర్రకోట వేదికగా అసత్య ప్రచారాలు చేసుకుంటూ ఘనతను దక్కించుకుంటున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు.

పార్లమెంట్‌లో విద్యార్థుల సమస్యలు, వారికి జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తే సమాధానం చెప్పే ధైర్యం లేక ప్రధానమంత్రి, హోంమంత్రి సభకు హాజరు కాకుండా ఛాంబర్లో కూర్చున్నారని ఖర్గే మండిపడ్డారు.

# ఎర్రకోటపై మోదీ.. వికసిత్ భారత్ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

'2014 తర్వాత 40 దేశాలతో ట్రేడ్ అగ్రిమెంట్లు చేశాము.. మన టెక్స్‌టైల్, ఫార్మా, మత్స్య సంపద మనల్ని రక్షిస్తోంది. రాబోయే 7,8 ఏళ్లలో సెమీకండక్టర్స్ ప్లాంట్లు సత్ఫలితాలు ఇస్తాయి. ఇంధన రంగం, ఇంధన భద్రత విషయంలో ముందడుగు పడింది. న్యూక్లియర్ ఎనర్జీ వైపు దేశం అడుగులు వేస్తోంది. రాబోయే ఐదేళ్లో 5 కొత్త న్యూక్లియర్ ప్లాంట్లు నిర్మిస్తాము. 2047 నాటికి 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ సృష్టిస్తాము. సోలార్ పవర్ 2 గిగావాట్ల నుంచి 100 గిగా వాట్లకు పెంచాము. దేశంలో తొలి హైడ్రోజన్ రైలు కూడా పరుగులు పెడుతోంది' అని కీలక అంశాలను ప్రస్తావించారు.

'క్రిటికల్ మినరల్స్ ఉత్పత్తిని గణనీయంగా పెంచాము. డిజిటల్ మినరల్స్‌పై దృష్టి పెట్టాము.. అనేక దేశాలతో క్రిటికల్ మినరల్స్‌పై ఒప్పందాలు చేసుకున్నాము. సప్తధార శక్తితో దేశానికి మరింత ఊతం ఇస్తాం.. వీటిలో మొదటిది తయారీ శక్తి. తయారీ రంగంలో మరికొన్ని కొత్త ఆవిష్కరణలు రావాలి. సప్తధారలో రెండోది ఫుడ్ ప్రొడక్షన్.. డిజైన్ నుంచి తయారీ వరకు భారత్‌ని గ్లోబల్ సప్లై చైన్‌గా మార్చాలి.. గ్లోబల్ మార్కెట్‌లో మన వస్తువులు నాణ్యతగా ఉండాలి. మన పళ్లు, మసాలాలు, ఆహార పదార్థాలు ప్రపంచంలో మంచి డిమాండ్ ఉంది. మన ఫుడ్ ఎక్స్‌పోర్ట్స్ కెమికల్ ఫ్రీగా ఉండాలి. అలాగే సముద్ర మంథన్‌తో కొత్త ఉత్పత్తులు వస్తున్నాయి. 1.75 ఇళ్లకు గ్యాస్ పైప్‌లైన్లు.. 50 లక్షల ఇళ్లపై సోలార్ ప్యానెల్స్. దేశవ్యాప్తంగా మెట్రోరైళ్ల సదుపాయాలు పెంచాము. దేశంలోని పలు రాష్ట్రాల్లో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి విపత్తుల వల్ల ప్రభావితమైన కుటుంబాలకు యావత్ దేశం అండగా నిలుస్తోంది' అన్నారు ప్రధాని.

# దేశ నిర్మాణమే ధ్యేయం.. చంద్రబాబు సంకల్పం

మొదటి పేజీ తరువాయి

ప్రతి పౌరుడు 'నా దేశం, నా బాధ్యత' అని ముందుకుసాగాలన్నారు ముఖ్యమంత్రి. 'దేశం నాకు ఏం చేసిందని కాదు.. దేశానికి నేను ఏం చేయగలను' అని ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ 2047 నాటికి వికసిత్ భారత్-స్వర్ణాంధ్ర సాకారం చేయాలన్న లక్ష్యంలో భాగస్వామ్యం అవ్వాలన్నారు. 100 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకోనే నాటికి దేశం, రాష్ట్రం వికాసం నుంచి వైభవం వైపు ముందుకుసాగాలని ఆకాంక్షించారు. స్వర్ణాంధ్ర సంకల్పంతో ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ వన్‌గా నిలిపేందుకు అందరం కలిసి ఐక్యంగా ముందుకు సాగాలన్నారు.. వచ్చే 20 ఏళ్లు కష్టపడి పనిచేయాలన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు ఎన్నోసార్లు సవాళ్లు, సంక్షోభాలు ఎదురయ్యాయని.. గత పాలకులు ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారన్నారు చంద్రబాబు. 2024 ఎన్నికల్లో కూటమికి రాష్ట్ర ప్రజలు అద్భుత విజయాన్ని అందించారని.. కూటమి ప్రభుత్వ పాలనలో విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగు వేస్తున్నామన్నారు. ఏపీకి కేంద్రం సహకారంతో కొత్త ఊపిరి వచ్చిందని.. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా 10 సూత్రాలతో పాలన చేస్తున్నామన్నారు. ఈ లక్ష్యసాధన కోసం కార్యాచరణను సిద్ధం చేసుకుని.. ప్రతి గ్రామం, ప్రతి జిల్లా అభివృద్ధి చెందేలా ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో.. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లుగా అభివృద్ధి చేస్తుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయజెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి ప్రసంగించారు. భారత్ బలంగా, సమర్థవంతమైన దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా అడుగులు వేస్తుందన్నారు పవన్. కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ కూడా తనదైన పాత్ర పోషిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ కూడా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు పవన్ కళ్యాణ్.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం 92 శాతం అధికంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతిని మరింత వేగవంతం చేసి తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. వ్యవసాయాన్ని రైతులకు పండుగగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రైతు భరోసా కింద ఇప్పటివరకు రూ.36 వేల కోట్లు రైతులకు అందించినట్లు తెలిపారు. మొత్తంగా రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ సరికొత్త రికార్డులను అధిగమిస్తోందని పేర్కొన్నారు.

రాష్ట్ర రైతాంగానికి సాగునీరు అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సీఎం తెలిపారు. తెలంగాణ నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ రంగంతోపాటు నివాస గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని సీఎం పేర్కొన్నారు. విద్యుత్, సాగునీరు, రైతు పెట్టుబడి సాయం వంటి అంశాల్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా ఉన్నాయని వివరించారు.

ఎర్రకోటపై ప్రధాని మోదీ స్పీచ్ హైలెట్స్

మహిళలు, ఆడబిడ్డల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను కూడా సీఎం ప్రస్తావించారు. కల్యాణలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు రూ.4,790 కోట్లు అందించినట్లు తెలిపారు. మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలను భవిష్యత్తులో వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతామని సీఎం హామీ ఇచ్చారు. మహిళలకు ఉపాధి, స్వయం ఉపాధి, వ్యాపార అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు.

రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి వర్గాన్ని భాగస్వామ్యం చేస్తూ ముందుకు సాగుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేసింది. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా సమాన అవకాశాలు, అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందేలా పాలన సాగించడమే లక్ష్యమని సీఎం పేర్కొన్నారు.

# మోడీ ఫొటోపై పీసీసీ చీఫ్ ఫైర్



**న్యూస్ డెస్క్, 15 ఆగష్టు (ఇది కద నిజం):** రేషన్ కార్డుల వంటి సంక్షేమ పథకాలపై ప్రధాని నరేంద్ర మోడీ ఫొటోలు ఉండాలని బీజేపీ నేతలు చేస్తున్న డిమాండ్‌పై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. ప్రజలకు ఉపయోగపడే పనులపై దృష్టి పెట్టకుండా, అనవసరమైన అంశాలతో రాజకీయాలు చేయడం సరికాదని ఆయన హితవు పలికారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అర్హులైన పేదలకు ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా అందలేదని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. అప్పుడు మౌనంగా ఉన్న బీజేపీ నేతలు, ఇప్పుడు ప్రధాని మోడీ ఫొటోలను రేషన్ కార్డులపై ముద్రించాలని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. "ప్రధాని మోడీ ఫొటో లేకపోతే ఉద్యమం చేస్తామనడం వారి విద్వేశ రాజకీయ ఆలోచనలకు నిదర్శనం. దేశాన్ని, పదవులను ఎలా గౌరవించాలో కాంగ్రెస్ పార్టీకి బాగా తెలుసు, ఈ విషయంలో మాకు ఎవరి సర్టిఫికెట్లు అవసరం లేదు. మేము ప్రజా సమస్యల కోసం ఎన్నో ఉద్యమాలు చేశాం, కానీ ఇలాంటి అర్థం లేని డిమాండ్ల కోసం కాదు" అని ఆయన స్పష్టం చేశారు.

విభజన హామీలపై దృష్టి పెట్టండి..

బీజేపీ నేతలు ప్రజా ప్రయోజనం లేని అంశాలను పక్కన పెట్టి, విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీల అమలుపై కేంద్రంపై ఒత్తిడి తేవాలని మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రచారానికే బీజేపీ ప్రాధాన్యత ఇస్తుందని ఆయన ఆరోపించారు.

# కాంగ్రెస్ చేరికలపై రాజగోపాల్ రెడ్డి ఫైర్

**న్యూస్ డెస్క్, 15 ఆగష్టు (ఇది కద నిజం):** టీకాంగ్రెస్ లో మరోసారి అసంతృప్త స్వరాలు భగ్గుమంటున్నాయి. పార్టీలో పాత నేతలకు ప్రయార్టీ తగ్గి బయటి నేతల ఆధిపత్యం పెరిగిందంటూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. రాజగోపాల్ రెడ్డి హద్దు మీరి మాట్లాడవద్దని ఆయన తన లిమిట్స్ లో ఉండాలంటూ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించగా.. మహేశ్ కుమార్ గౌడ్ చేసిన హెచ్చరికలపై రాజగోపాల్ రెడ్డి అంతే ఘాటుగా స్పందించారు. నేను పార్టీ లైన్ దాటలేదని, వ్యక్తిగతంగా నేను ఎవరినీ విమర్శించలేదన్నారు. నా మాటలను మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకువెళ్లినా ఇబ్బందేమీ లేదని స్పష్టం చేశారు. చేరికల విషయంలో గతంలో కేసీఆర్ చేసిన తప్పిదాన్నే కాంగ్రెస్ చేస్తోందని, ఎంఐఎం, సీపీఐ సపోర్టు ఉండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందని సొంత నేతలపై విరుచుకుపడ్డారు.

వచ్చినోళ్లకు బుద్ధి లేదు.. తీసుకున్నోళ్లకు బుద్ధి లేదు:

తాజాగా ఓ న్యూస్ చానల్ తో మాట్లాడిన రాజగోపాల్ రెడ్డి.. పోచారం శ్రీనివాస్ రెడ్డి, దానం నాగేందర్ చేరికలపై ఘాటుగా రియాక్ట్ అయ్యారు. బీఆర్ఎస్ బీ-ఫామ్ పై గెలిచిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లోకి తీసుకోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చినోళ్లకు, చేర్చుకున్నోళ్లకు బుద్ధిలేదంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. గతంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పీకర్ స్థానంలో ఉండి కాంగ్రెస్ పార్టీ నాశనం అయ్యేలా వ్యవహరించారని అలాంటి వ్యక్తిని పార్టీలోకి ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పతనానికి కేసీఆర్ నంబర్ వన్ అయితే నెంబర్ టూ పోచారమేనని అలాంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీలోకి ఎందుకు వచ్చారు? ఆయన్ను ఎవరు రప్పించారని ప్రశ్నించారు. పార్టీలో చేరాక ఇప్పుడు తనకు బాధ అనిపిస్తోందని పోచారం మాట్లాడడం విడ్డూరంగా ఉందని అలాంటప్పుడు ఆయన్ను పార్టీలో ఎవరు ఉండమన్నారు వెళ్లిపోవాలన్నారు.

ఆయన్ను చూస్తే నాయకుల మీద గౌరవం పోతుంది

ఇక దానం నాగేందర్ లాంటి వాళ్లను చూస్తే జనాల్లో రాజకీయ నాయకుల మీద ఉండే గౌరవం పోతుందని ఆయన బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేశారన్నారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని అంటున్నాడు. ఇదేం చిల్లర రాజకీయం అని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసిన వారిని పార్టీలోకి చేర్చుకోవద్దన్నారు. పార్టీ బలోపేతం చేర్చుకోవద్దన్నారు. చేరికల విషయంలో కాంగ్రెస్ హైకమాండ్ కు అన్ని తెలుసన్నారు.

నాకు చెప్పే బదులు రేవంత్ రెడ్డికి చెప్పాలి:

మహేశ్ కుమార్ గౌడ్ నాకు చెప్పే బదులు చేరికలపై మనం తప్పు చేస్తున్నామని, మన పార్టీ గౌరవం కాపాడుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అవినీతి రహిత ప్రజాపాలన అందించాలని కోరుకుంటున్నానన్నారు. తన వ్యాఖ్యలు పార్టీకి మేలు చేస్తాయే తప్ప నష్టం చేయవని తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు.

# వందేమాతరంపై వివాదం



**న్యూస్ డెస్క్, 15 ఆగష్టు (ఇది కద నిజం):** దేశ 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ కాంగ్రెస్ అగ్రనేత, సీపీపీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం 'వందేమాతరం' గీతాలాపన జరుగుతుండగా.. ఆమె గేయాన్ని మధ్యలో ఆపాలంటూ అభ్యంతరం వ్యక్తం చేసిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో కలకలం రేపుతున్నాయి. జాతీయ గేయం కొనసాగుతుండగానే సోనియా గాంధీ 'ఆపండి' అంటూ చేతులతో సైగలు చేయడం, పక్కనే ఉన్న మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలతో అసహనంగా వాదించడం, ఆ వెంటనే నిర్వాహకుడిని పిలిచి గీతాన్ని నిలిపివేయాలని ఆదేశించినట్లు ఉన్న వీడియో వైరల్‌గా మారింది. జాతీయ గేయం ఆలాపనను అవమానించేలా మధ్యలోనే అడ్డుకోవడంపై నెటిజన్లు, విపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. దేశ స్వాతంత్ర్యోద్యమానికి ప్రాణవాయువు గా నిలిచిన 'వందేమాతరం' పట్ల కాంగ్రెస్ అగ్ర నాయకత్వానికి ఉన్న గౌరవం ఇదేనా అంటూ నెట్టింట ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఎలాంటి సమస్య, ప్రోటోకాల్ పొరపాటు ఉన్నప్పటికీ, దేశభక్తిని చాటే జాతీయ గేయం పూర్తయ్యే వరకు కనీస గౌరవంతో నిలబడకుండా మధ్యలోనే ఆపించేయడం దారుణమని విమర్శకులు ధ్వజమెత్తుతున్నారు. ప్రస్తుతం ఈ వీడియో రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారి తీవ్ర దుమారానికి దారితీసింది. మరికొంత మంది మాత్రం ఇది పూర్తి అవాస్తవం అని, సోనియా గాంధీ వందేమాతరం గీతాన్ని ఆపాలని చెప్పలేదని, అది వేరే సిచువేషన్ అంటూ ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. ఏది ఏమైనప్పటికి 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేళ సోనియా గాంధీ చిక్కుల్లో పడ్డారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారిన ఈ వీడియో నిజమో కాదో తెలియాలంటే కాంగ్రెస్ పార్టీ దీనిపై స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నేల నుంచి మంటలు



**న్యూస్ డెస్క్, 15 ఆగష్టు (ఇది కద నిజం):** జార్ఖండ్‌లోని బొకారో జిల్లా గోమియా పరిధిలో ఒక వింత ఘటన స్థానికులను తీవ్ర భయాందోళనకు గురి చేస్తోంది. ఉన్నట్టుండి నేల నుంచి మంటలు ఎగిసిపడటంతో అక్కడ తీవ్ర కలకలం రేపింది. ఈ వింత ఘటనను చూసేందుకు స్థానికులు అక్కడికి పెద్ద సంఖ్యలో చేరుకోగా స్థానిక అధికారిక యంత్రాంగం అప్రమత్తమైంది. భూమి లోపలి నుంచి వాయువులు లీకేజీ కావడం వల్లే ఈ మెంటలు చెలరేగుతున్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రస్తుతం స్థానిక అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నారు. వాయువు లీకేజీకి గల అసలు కారణాలను తెలుసుకునేందుకు నిపుణుల బృందం రంగంలోకి దిగింది.

సమీపంలోనే ఒఎన్జీసీ ప్రాజెక్టు:

అయితే మంటలు చెలరేగుతున్న ఈ ప్రాంతానికి సమీపంలోనే ఒఎన్జీసీకి చెందిన బొకారో నదీ తీర గ్యాస్ ప్రాజెక్టు కొనసాగుతోంది. అక్కడ భూగర్భ మీథేన్ వాయు వనరుల వెలికితీత, నిల్వతో పాటు గెయిల్ సంస్థకు పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా చేసే పనులు జరుగుతుంటాయి. అయితే, ప్రస్తుతం భూమిలోంచి వస్తున్న ఈ మంటలకు ఒఎన్జీసీ ప్రాజెక్టుకు ఏమైనా సంబంధం ఉందా లేదా సహజసిద్ధంగానే భూగర్భ వాయువులు లీక్ అవుతున్నాయా అనే విషయాన్ని అధికారులు ఇంకా ధ్రువీకరించాల్సి ఉంది. ప్రమాద తీవ్రత దృష్ట్యా, మంటలు వస్తున్న ప్రాంతానికి ప్రజలెవరూ దగ్గరకు వెళ్లవద్దని, సురక్షిత దూరంలో ఉండాలని అధికారులు హెచ్చరించారు. పూర్తిస్థాయి దర్యాప్తు పూర్తయిన తర్వాతే ఈ ఘటనకు సంబంధించిన నిజానిజాలు బయటకు వస్తాయి.

# దేశ ప్రగతిపై ఖర్గే ఫైర్




**న్యూస్ డెస్క్, 15 ఆగష్టు (ఇది కద నిజం):** ఆధునిక, ప్రజాస్వామిక, లౌకిక భారతదేశ నిర్మాణానికి పునాది వేసింది కాంగ్రెస్ పార్టీయేనని, ప్రస్తుత దేశాభివృద్ధిలో 90 శాతం కాంగ్రెస్ పార్టీ కృషియే ఉందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. నెహ్రూ ఐఐటీలు, ఐఐఎంలు, పీఎస్‌యూలను స్థాపించి దేశాన్ని ప్రగతిపథంలో నడిపించారని, లాల్ బహదూర్ శాస్త్రి హరిత, శ్వేత విప్లవాలకు బాటలు వేశారని, ఇందిరా గాంధీ సైనిక పాటవాన్ని పెంచి బంగ్లాదేశ్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించడంతో పాటు సిక్కింను భారత్‌లో విలీనం చేశారని గుర్తుచేశారు. ఇంత చేసినా కాంగ్రెస్ నేతలకు ఎన్నడూ అహంకారం లేదని, కానీ ప్రస్తుత పాలకులు కేవలం పేర్లు మారుస్తూ తామే అంతా చేశామంటూ ఎర్రకోట వేదికగా అసత్య ప్రచారాలు చేసుకుంటూ ఘనతను దక్కించుకుంటున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు.

పార్లమెంట్‌లో విద్యార్థుల సమస్యలు, వారికి జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తే సమాధానం చెప్పే ధైర్యం లేక ప్రధానమంత్రి, హోంమంత్రి సభకు హాజరు కాకుండా ఛాంబర్లో కూర్చున్నారని ఖర్గే మండిపడ్డారు. ప్రజలు తమ సమస్యలపై గళమెత్తేందుకు ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే, ఇంట్లో లేదా గదుల్లో కూర్చోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని అన్నారు. నేడు దేశంలో యువత కలలు కల్లలవుతున్నాయని, తమ హక్కుల కోసం ఆందోళనలు చేస్తున్న యువతను దేశద్రోహులుగా చిత్రీకరిస్తూ ద్వేషపూరిత ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్యానికి ముందు నుంచి నేటి వరకు హిందూ-ముస్లింల మధ్య చిచ్చుపెడుతూ పేదలను అణచివేస్తున్న బీజేపీ-ఆర్ఎస్ఎస్ విధానాలపై తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# తిరంగా యాత్రకు అడ్డంకులు



**న్యూస్ డెస్క్, 15 ఆగష్టు (ఇది కద నిజం):** జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, జేఎస్ఎస్సీ ఉద్యోగ నియామక పరీక్షల్లో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ రోజు విద్యార్థులు, అభ్యర్థులు తిరంగ యాత్రకు పిలుపునిచ్చారు. దీంతో విద్యార్థి నాయకుడు, జేఎల్‌కేఎం నేత దేవేంద్ర నాథ్ మహతోను పోలీసులు ఆసుపత్రి నుంచి బయటకు రాకుండా అడ్డుకోవడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గత 14 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న ఆయన, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో విద్యార్థులు చేపట్టిన 'తిరంగా యాత్ర'లో పాల్గొనేందుకు యత్నించారు. అయితే ఆయన ఆరోగ్యం దృష్ట్యా, శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో రాంచీలోని సదర్ ఆసుపత్రి ప్రాంగణంలో భారీగా మోహరించిన పోలీసులు ఆయనను బయటకు వెళ్లకుండా నిలువరించారు.

ఈ క్రమంలో పోలీసులకు, ఆయన మద్దతుదారులకు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో దేవేంద్ర నాథ్ మహతో స్వల్పంగా గాయపడటంతో పాటు ఛాతీ నొప్పితో బాధపడుతుండటంతో ఆసుపత్రి ఐసీయూ/హెచ్‌డీయూలోనే ఉంచి చికిత్స అందిస్తున్నారు. సొంత దేశంలో స్వాతంత్ర్య దినోత్సవం వేళ జాతీయ జెండాను ఎగురవేయడానికి, శాంతియుతంగా తిరంగా యాత్రలో పాల్గొనడానికి కూడా అనుమతించకపోవడం ఏ రకమైన స్వేచ్ఛ అని ఆయన సోషల్ మీడియా వేదికగా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా గాయపడి ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి ఆయన దీక్ష కొనసాగిస్తున్నారు. నిరుద్యోగ అభ్యర్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, పరీక్షల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకారులు తమ నిరసనలను కొనసాగిస్తున్నారు.

# ఇండోనేషియాలో భారీ భూకంపం



**న్యూస్ డెస్క్, 15 ఆగష్టు (ఇది కద నిజం):** తూర్పు ఇండోనేషియాలోని ఫ్లోరెస్ దీవి సమీపంలో సంభవించిన భారీ భూకంపం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. రిక్టర్ స్కేలుపై 7.7 తీవ్రతతో సముద్ర గర్భంలో 10 కిలోమీటర్ల లోతులో సంభవించిన ఈ పెను ప్రకంపనల ధాటికి పలు నివాసాలు, భవనాలు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద చిక్కుకుని ఇప్పటివరకు కనీసం 20 మంది మృతి చెందినట్లు, పలువురు గాయపడినట్లు సహాయక బృందాలు, అధికార వర్గాలు ధ్రువీకరించాయి. గత కొన్ని దశాబ్దాల్లో ఈ ప్రాంతంలో సంభవించిన అత్యంత శక్తివంతమైన భూకంపాలలో ఇది ఒకటిగా అధికారులు పేర్కొన్నారు. తీరప్రాంతాల్లో భూమి కంపించడంతో ప్రారంభంలో సునామీ హెచ్చరికలు జారీ చేసి ప్రజలను ఎత్తైన ప్రాంతాలకు తరలించారు, అనంతరం ఆ ముప్పు తొలగి పోయింది.

భూకంపం ధాటికి రహదారులు బీటలు వారడం, కొండచరియలు విరిగిపడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. శిథిలాల కింద మరికొందరు చిక్కుకుని ఉంటారనే అనుమానంతో ఇండోనేషియా విపత్తు నిర్వహణ సంస్థ, సహాయక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. కాగా, ప్రపంచవ్యాప్తంగా ఇటీవలి కాలంలో సంభవించిన ప్రకృతి విపత్తుల్లో కొలంబియా భూకంపంలో 287 మంది, వెనిజులాలో 6 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనలు ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిన విషయం తెలిసిందే. ఈ విపత్తుకు సంబంధించిన పూర్తి నష్టాల వివరాలు, సహాయక చర్యల తాజా నివేదికలను అధికార యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోంది.

# పల్లీ పట్టీలపై షాకింగ్ తనిఖీలు




**న్యూస్ డెస్క్, 15 ఆగష్టు (ఇది కద నిజం):** ప్రభుత్వం ఎన్ని హెచ్చరికలు చేసినా కొంత మంది అక్రమ వ్యాపారుల తీరు మారడం లేదు. తాజాగా రంగారెడ్డి జిల్లా ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలో అధికారులు జరిపిన మెరుపు దాడిలో నాణ్యతలేని పదార్థాలతో తయారు చేస్తున్న సోన్ పాపిడి, పల్లీ పట్టీ/చిక్కీలను గుర్తించారు. బొంగ్లూర్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న 'KSM ఫుడ్ ప్రొడక్ట్స్' తయారీ యూనిట్‌పై శామీర్ పేట్ టాస్క్‌ఫోర్స్, H-FAST టీమ్, ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. అపరిశుభ్ర వాతావరణంలో, గడువు ముగిసిన ముడి పదార్థాలు, లేబుల్స్ లేని ఫ్లేవర్లతో ఆహార పదార్థాలను తయారు చేస్తున్నట్లు అధికారులు ఈ సోదాల్లో గుర్తించారు.

ఇద్దరి అరెస్ట్ - కేసు నమోదు:

తనిఖీల్లో భాగంగా యూనిట్ నుండి సోన్ పాపిడి, పల్లీ పట్టీ (చిక్కీ), బెల్లం, మైదా, వివిధ రకాల ఫ్లేవర్లతో పాటు గడువు తీరిన ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పదార్థాల విలువ సుమారు రూ. 4.07 లక్షలు ఉంటుందని అధికారులు వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆహార పదార్థాలు తయారు చేస్తున్న యూనిట్ యజమాని మహ్మద్ ఖలీద్ (38), మేనేజర్ సంతోష్ కుమార్ (44)లను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల నివేదిక అనంతరం నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న సరుకును ఆదిబట్ల పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై ఆదిబట్ల పోలీసులు బిఎన్ఎస్ సెక్షన్లు 275, 318(4) కింద క్రైమ్ నంబర్ 659/2026 తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్యాకేజ్డ్ ఫుడ్ కొనుగోలు చేసే ముందు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ప్యాకెట్లపై తయారీ తేదీ, గడువు తేదీ, బ్యాచ్ నంబర్, పదార్థాల వివరాలు మరియు సరైన లేబులింగ్ ఉన్నాయో లేదో తప్పనిసరిగా సరిచూసుకోవాలని సూచించారు. గడువు ముగిసిన, ప్యాకింగ్ దెబ్బతిన్న లేదా లేబుల్స్ లేని ఆహార పదార్థాలను కొనుగోలు చేయవద్దని హెచ్చరించారు.

# మన కోహినూర్ వజ్రంతో సహా మన సంపద తిరిగి ఇచ్చేయాలి

- భారతీయులకు బ్రిటన్ రాజు బహిరంగ క్షమాపణ చెప్పాలి
- కొల్లగొట్టిన మన సంపదను తిరిగి ఇచ్చేయాలి
- బ్రిటన్ చరిత్ర పుస్తకాల్లో భారత్ పై ఉన్న అసత్యాలను సరి చేయాలి
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత
- 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో జెండా ఆవిష్కరణ





ఇది కద నిజం,హైదరాబాద్ :

రెండు వందల ఏళ్ల పాటు భారతీయులపై చేసిన అఘాయిత్యాలకు బ్రిటన్ రాజు బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం కవిత మాట్లాడారు. మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఎంతో మంది మన పూర్వీకుల త్యాగాల పోరాట ఫలితమన్నారు. మన చరిత్రను గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ కచ్చితంగా తెలుసుకోవాలని, చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్ ను చక్కగా నిర్మించగలరని అన్నారు.

**కోహినూర్ సహా మన సంపద తిరిగి ఇచ్చేయాలి**

జలియన్ వాలా బాగ్ ఘటనలో వందలాది మందిని పొట్టనబెట్టుకున్నారన్నారు. కృత్రిమ కరువు తీసుకొచ్చి వేలాది మంది చావులకు కారణమయ్యారన్నారు. రెండు ప్రపంచ యుద్ధాలకు మన సైనికులను తీసుకెళ్లి స్వాతంత్ర్యం ఇస్తామని మాట ఇచ్చిన తప్పిన విషయాన్ని గుర్తు చేశారు. శాంతియుతంగా స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మనవాళ్లపై ఎన్నో అరాచకాలకు పాల్పడిన బ్రిటీష్ వాళ్ల చరిత్ర మనం తెలుసుకోవాలని కవిత అన్నారు. రెండు వందల ఏళ్ల పాటు మనపై జరిపిన అరాచకాలకు బ్రిటీష్ రాజు బహిరంగ క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. మన దేశం నుంచి దోచుకెళ్లిన కోహినూర్ వజ్రంతో పాటు సంపదను తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. బ్రిటీష్ కాలంలో ఒకే భూభాగంగా ఉన్న భారత్, పాకిస్తాన్ లను ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోకుండానే విభజించి, రెండు దేశాల మధ్య శాశ్వత వైరుధ్యాలు తీసుకువచ్చారని అన్నారు. అలాంటి బ్రిటీష్ వాళ్ల కల్చర్ ను, ఇంగ్లీష్ మాట్లాడటాన్నే ఇప్పటికీ కూడా గొప్ప అన్నట్లు చిత్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెల్ల తోలు గొప్ప, నల్ల తోలు కాదన్నట్లుగా విభజించి పాలించారని అన్నారు. బ్రిటీష్ పాలన నాటి ఆనవాళ్ల నుంచి మనం బయటపడాల్సిన అవసరముందని చెప్పారు. మన సంస్కృతిని, చరిత్రను కాపాడుకోని భవిష్యత్ తరాలకు వాటిని అందించాలన్నారు. చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్ ను నిర్మించగలరన్నారు. బ్రిటన్ పాఠ్య పుస్తకాల్లో తప్పుగా రాసిన చరిత్రను మార్చాలని డిమాండ్ చేశారు.

**స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను పిల్లలకు చెప్పాలి**

బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఏళ్ల తరబడి మన దేశంలో పోరాటం కొనసాగిందని గుర్తు చేశారు. ఎంతో మంది మన పూర్వీకులు స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేశారన్నారు. ఈ పోరాటంలో ఎన్నో సార్లు ఎదురుదెబ్బలు తగిలినప్పటికీ పట్టు వదలకుండా చేసిన ఉద్యమం కారణంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. వారి త్యాగాలను ఎప్పటికీ గుర్తు చేసుకోవాల్సిన అవసరముందన్నారు. స్వతంత్ర ఉద్యమంలో జరిగిన పోరాటాన్ని కచ్చితంగా మన పిల్లలకు వివరించాలని పిలుపునిచ్చారు.

# వెంకట సాయి నగర్ కాలనీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




ఇది కద నిజం :వెంకట సాయి నగర్ కాలనీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా, దేశభక్తి వాతావరణంలో నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఐకమత్యాన్ని చాటుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు విజయేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. కాలనీ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే భారతదేశ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఒకే కుటుంబంలా కాలనీ ప్రజలందరూ కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశం కోసం సేవలందిస్తున్న సైనికులు, పోలీసు సిబ్బంది, ప్రజాసేవకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రగతిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, దేశ సమగ్రతను కాపాడుతూ బాధ్యతాయుతమైన పౌరులుగా ముందుకు సాగాలని కోరారు. అనంతరం కాలనీ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ సభ్యులు రమేష్ గౌడ్, ఎం. రవికుమార్, గోపాల్ యాదవ్, సర్వ సత్తయ్య యాదవ్, శివ శంకర్, సంజీవ్, కమిటీ సభ్యులు ఆర్. గోవింద్, జి. అశోక్, శ్రీనివాస్ గౌడ్, కే. నవీన్ కుమార్, భూపతి రాములు గౌడ్, డాక్టర్ విద్యాసాగర్, రామకృష్ణ, శివకుమార్, బి. చలపతిరావు, రమేష్ శెట్టి, స్వామి, మాసయ్య, వేణుగోపాల్ రెడ్డి, హరీష్, శేఖర్, సాయికుమార్, ఆంజనేయులు, చంద్రం చారి, సిద్ధు గౌడ్, గణేష్, బాల కొమరయ్య, వెంకట స్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హైదర్‌గూడలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- పార్టీలకతీతంగా పాల్గొన్న బస్తీ ప్రజలు, యువత
- వై-జంక్షన్‌లో జెండా ఎగురవేసిన నారగూడెం మల్లారెడ్డి
- పటేల్ చౌరస్తాలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన మోండ్ర కొమురయ్య





ఇది కద నిజం,హైదర్‌గూడ: దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను హైదర్‌గూడలో శనివారం నాడు అత్యంత వైభవంగా, పండగ వాతావరణంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా పుర ప్రముఖులు, గ్రామ పెద్దలు, బస్తీ ప్రజలు, యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని వాడవాడలా, ప్రధాన కూడళ్లలో త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగురవేశారు. వేడుకల్లో భాగంగా హైదర్‌గూడ వై-జంక్షన్ వద్ద చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సర్దార్ పటేల్ చౌరస్తాలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మోండ్ర కొమురయ్య మువ్వన్నెల జెండాను ఎగురవేసి, గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, ప్రముఖులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో గ్రామ నాయకులు, ప్రముఖులు కొలన్ సుభాష్ రెడ్డి, మోండ్ర నర్సింహా, బర్ల మల్లారెడ్డి, పుస్తకాల అశోక్, కే. హరినాథ్, సోమారం రవీందర్, కాడెం సుధాకర్, చెట్టిగారి చిన్న, జీ. పెంటారెడ్డి, సోమారం రాజ్ కుమార్, సాబాధ విజయ్ కుమార్, సులిగే వెంకటేష్, కే. సుధాకర్ రెడ్డి, ఎస్. జయానంద్ రెడ్డి, నల్లింగ్ రమేష్, ఆర్. రాజశేఖర్, రావుల జంగయ్య, కాకులారం కృష్ణ, కే. కిరణ్ చారి, మ్యాడం ప్రీతం, పి. బాల్ రెడ్డి, సాబాధ ఆనంద్, టీ. శ్రీశైలం, కే. నర్సింగ్ రావు, సోమారం సురేష్, మ్యాడం రాము, కాడెం నర్సింగ్, బీట్యాకరి సతీష్, సులిగే శ్రీనివాస్, మోండ్ర నాగేష్, మల్లేష్ చారి, ఎల్. వెంకటేష్, యం. శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, ముత్యం రెడ్డి, బంటు నర్సింగ్ రావు, యం. బాలసుబ్రమణ్యం, ఎర్ర శేఖర్, శ్రీకాంత్, దశరథ్ తదితరులతో పాటు భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు, యువకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# పిట్లం మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ**



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పిట్లం: కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్, వ్యవసాయ శాఖ కార్యాలయం, పిట్లం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# రాజేంద్రనగర్ సిపిఐ కార్యాలయం వద్ద ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన సిపిఐ సీనియర్ నాయకులు పుస్తకాల నర్సింగరావు
- కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న నాయకులు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్ర ధ్వజం





ఇది కద నిజం,రాజేంద్రనగర్:

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ మండల సిపిఐ కార్యాలయం వద్ద వేడుకలు ఘనంగా జరిగాయి. సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి, తెలంగాణ కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరులకు, మహనీయులకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుస్తకాల నర్సింగరావు మరియు కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలవుతున్నా ఆశించిన స్థాయిలో పేదలకు ఫలాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పాలకులకు దేశ శ్రేయస్సు కంటే సొంత స్వలాభమే ముఖ్యమైపోయిందని, దేశ సమగ్రతను తుంగలో తొక్కి, ప్రజల జీవితాలను గాలికి వదిలేశారని విమర్శించారు. పప్పులు, ఉప్పులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటి సామాన్యుడు బతకడమే కష్టంగా మారిందని, నిత్యావసరాల ధరలు పెంచి పేదలపై భారాలు మోపుతున్న పాలకులు తాము బ్రహ్మాండంగా పాలిస్తున్నామని డబ్బాలు కొట్టుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. దేవుళ్ల పేర్లు, కులమతాల పేరుతో అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకుంటున్న నాయకులకు రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నిలువ నీడ, ఇల్లు, స్థలం, తిండి, బట్ట కూడా లేని పరిస్థితుల్లోకి పేదలను నెడుతున్న పాలకులను బంగాళాఖాతంలో కలపాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఏకతాటిపైకి వచ్చి పోరాడితేనే న్యాయం జరుగుతుందని, అమరుల ఆశయాలు నెరవేరుతాయని స్పష్టం చేశారు. అలాగే దుర్గానగర్‌లో సీపీఐ మండల సహాయ కార్యదర్శి జె. విజయ్ ఆనంద్ గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ఎ. రియాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జే. ఆనంద్ గౌడ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ (NFIW) మండల ప్రధాన కార్యదర్శి కన్యగారి లక్ష్మి, అధ్యక్షురాలు మునేశ్వరి, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు జె. విజయ్ ఆనంద్ గౌడ్, జి. సత్యం, మండల శాఖ కార్యదర్శి జే. సదానంద్ గౌడ్, అలాగే పాండు, సాబీర్ హుస్సేన్ భాయ్, శ్రీరాములు, స్వరూప, వాణి, మౌనిక, జ్యోతి, బుజ్జి, ఊర్మిళ, శ్రీనివాస్, జంగయ్య, ఏఐటియుసి మండల నాయకులు సయ్యద్ ఖాజా, ఎండి సలీం, మధు తదితరులు పాల్గొన్నారు.

# పిట్లం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటిన పిట్లం ప్రెస్ క్లబ్




ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పిట్లం: కామారెడ్డి జిల్లా పిట్లం మండల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లోక శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లోక శ్రీనివాస్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన బాధ్యతలను గుర్తించి దేశ అభివృద్ధికి కృషి చేయడమే నిజమైన దేశభక్తి అని పేర్కొన్నారు. యువత దేశ చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తెలుసుకుని, దేశ సమగ్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలు, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యతలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. జర్నలిస్టులు ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తూ, సమాజంలో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లోక శ్రీనివాస్ ఉపాధ్యక్షులు భూమయ్య, కార్యదర్శి వడ్ల రవి, క్యాషియర్ హన్మా,ముఖ్య సలహాదారు సాక్షి బాబా యాదగిరి సహాయ కార్యదర్శి సాయిబాబా సభ్యులు , అంజయ్య, సాయిలు, బాల్రాజ్, మోనిర్, మోయిజ్, రంజిత్ పైల్వాన్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరూ దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# నవాబుపేట బిజెపి కార్యాలయం వద్ద ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





ఇది కద నిజం ,నవాబుపేట్ :

నవాబుపేట్ మండల బిజెపి పార్టీ కార్యాలయం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు చంద్రకాంత్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మండలంలోని వివిధ కేంద్రాలలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు పాల్గొని స్వాతంత్ర్య సమరయోధులకు, మహనీయులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చంద్రకాంత్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఆగస్టు 15వ తేదీకి ఒక ప్రత్యేకమైన భావోద్వేగ స్థానం ఉందన్నారు. బ్రిటీష్ సంకెళ్లను తెంచుకుని స్వచ్ఛమైన స్వేచ్ఛా వాయువులు పీల్చిన ఆ మధుర క్షణాలను గుర్తుచేసుకునే శుభదినమిదని తెలిపారు. ఆనాడు దేశ సార్వభౌమత్వాన్ని చాటుతూ ఎర్రకోటపై ఎగిరిన త్రివర్ణ పతాకం, నేటికీ కోట్లాది మంది భారతీయుల గుండెల్లో దేశభక్తిని, గర్వాన్ని రగిలిస్తోందని కొనియాడారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమాల అనంతరం, వికారాబాద్ జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడిగా నియమితులైన యు.రమేష్ కుమార్ను మండల పార్టీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ తర్వాత బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో దేశం సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ రెడ్డి, గాలయ్య, జగన్, మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు మహేందర్, భీమ్ రెడ్డి, నరసింహ చారి, నరసింహులు, రామచంద్రయ్య, రత్నం, పద్మారావు, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీహరి, శివ, మాణిక్యం, సత్యం, ప్రవీణ్, శ్రీకాంత్, లక్ష్మణ్, పాండు, కరుణాకర్, రాములు, నాగరాజు, దుర్గయ్య, గౌస్, రమేష్, దేవయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్.ఎస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





ఇది కద నిజం,హైదరాబాద్: ఎస్.ఎస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ కే. శ్రావణి జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు, నాటికలు,ప్రసంగ పోటీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కే. శ్రావణి మాట్లాడుతూ "వికసిత భారత్ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకం" అని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, దేశభక్తి, నాణ్యమైన విద్యతోనే విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకుని దేశాభివృద్ధికి తోడ్పడగలరని ఆకాంక్షించారు. అనంతరం వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచి గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. చివరగా పాల్గొన్న వారందరికీ స్వీట్లు పంపిణీ చేసి, "వందేమాతరం" గీతాలాపనతో వేడుకలను ముగించారు.

# బడి రుణం తీర్చుకున్న పూర్వ విద్యార్థులు

- అక్షరాలు నేర్పిన పాఠశాలకు అపూర్వ కానుక
- చిన్నారుల చదువుకు 35 కుర్చీలు



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పిట్లం, ఆగస్టు 15: తాము చదువుకున్న పాఠశాలను ఏళ్ల తర్వాత కూడా మరువలేదు. తమకు అక్షర జ్ఞానం అందించిన బడిపై ఉన్న అభిమానాన్ని కార్యరూపంలో చూపించారు. నేటి చిన్నారుల చదువుకు ఉపయోగపడేలా 35 కుర్చీలను అందజేసి పూర్వ విద్యార్థులు తమ సేవాభావాన్ని చాటుకున్నారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలం చిల్లర్గి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు 2010--11 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కుర్చీలను వితరణ చేశారు. ముఖ్యంగా పాఠశాలలోని ఒకటో తరగతి చిన్నారుల సౌకర్యార్థం 35 కుర్చీలను అందించడం విశేషంగా నిలిచింది.

చదువుకున్న బడికి తిరిగి చేయూత

చిన్నతనంలో తాము కూర్చొని చదువుకున్న తరగతి గదుల్లోనే నేడు కొత్త తరం విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, వారికి తమ వంతుగా సౌకర్యం కల్పించాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టామని పూర్వ విద్యార్థులు తెలిపారు. పాఠశాల తమ జీవితానికి పునాది వేసిందని, ఆ బడికి తమ వంతుగా సేవ చేయడం బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. "మా బడిని మరువం భవిష్యత్తులోనూ సహకరిస్తాం"

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, "మాకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలతో మా అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుంది. ప్రస్తుతం ఇక్కడ చదువుకుంటున్న చిన్నారులకు ఉపయోగపడేలా 35 కుర్చీలు అందించడం ఆనందంగా ఉంది. పాఠశాల అభివృద్ధికి భవిష్యత్తులోనూ మా వంతు సహకారం అందిస్తాం" అని తెలిపారు. పూర్వ విద్యార్థుల సేవకు అభినందనలు

పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం పట్ల ఉపాధ్యాయులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. తాము చదువుకున్న బడిని గుర్తు పెట్టుకుని, నేటి విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా పూర్వ విద్యార్థులు తమలోని సామాజిక బాధ్యతను చాటుకున్నారు. అక్షరాలు నేర్పిన బడికి ఆప్యాయతతో 35 కుర్చీల కానుక అందించి, నేటి చిన్నారుల విద్యకు బలమైన చేయూతనిచ్చారు.

# స్టేషన్ ఘనపూర్ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ఎమ్మెల్యే కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి







స్టేషన్ ఘనపూర్ ,ఇది కద నిజం

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాలు, దేశ ప్రజల సంఘటిత పోరాటం ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించడమే ప్రజాస్వామ్య స్ఫూర్తి అని పేర్కొన్నారు. అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని దేశానికి అందించారని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల కారణంగానే నేడు ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించగలుగుతున్నారని అన్నారు.భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగంలో అనేక అంశాలను పొందుపరిచారని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోగలిగామని కడియం శ్రీహరి పేర్కొన్నారు. పటిష్టమైన రాజ్యాంగం ఉండటంతోనే భారతదేశం సమైక్యంగా, సమగ్రంగా, భిన్నత్వంలో ఏకత్వంతో ముందుకు సాగుతోందన్నారు. "రాజ్యాంగం మనకు హక్కులు కల్పించింది.. రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే రాజ్యాంగం మనల్ని కాపాడుతుంది" అని అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు స్వార్థ ప్రయోజనాల కోసం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. అలాంటి ప్రయత్నాలను ప్రతి పౌరుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. లౌకిక దేశమైన భారతదేశాన్ని మతతత్వ దేశంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. దేశ అభివృద్ధిని పక్కనపెట్టి దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం సరికాదన్నారు. కుల, మత, ప్రాంత భేదాలను పక్కనపెట్టి ఐక్యంగా జీవిస్తున్న ప్రజల మధ్య చిచ్చు పెట్టే విధంగా వ్యవహరించకుండా రాజ్యాంగ విలువలను కాపాడాలని పాలకవర్గాలు, రాజకీయ పార్టీలను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, వైస్ చైర్మన్ నీల రాజమ్మ గట్టయ్య, తీగల కర్ణాకర్ రావు, సుభాష్ చందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, లింగాజీ, బూర్ల శంకర్, కిషన్ రాజ్, కొలిపాక సతీష్, పోగుల సారంగపాణి, సింగపురం వెంకటయ్య, దయాకర్, గట్టు రమేష్, గట్టు చేరాలు, కోటి నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలు కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్‌లోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కిరణ్ ప్రకాష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాధాకిషన్, వార్డు కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.పశువుల ఆసుపత్రిలో అసిస్టెంట్ డాక్టర్ సారంగపాణి జాతీయ జెండాను ఆవిష్కరించగా, ఫారెస్ట్ కార్యాలయంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రమేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమాల్లో జెరీనా బేగం, ధర్మరాజ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# శిశు మందిర్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్న విద్యార్థులు



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పిట్లం, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పిట్లం శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు వివిధ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రబంధకారిణి, పూర్వ ఆచార్యులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల ఆచార్య బృందం, పెద్దలు, చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమ్మరి రాములు, ఉడుగుల రాములు సంతోష్, కు జితేందర్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను చిన్నారులకు పరిచయం చేయడం, దేశభక్తి భావాలను పెంపొందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# బంట్వారంలో టాస్క్‌ఫోర్స్ దాడి

- కల్తీ, కుళ్లిపోయిన బెల్లం స్వాధీనం



ఇది కద నిజం,బంట్వారం:

బంట్వారం మండలం బోపనారం గ్రామ పరిధిలో టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి భారీగా కల్తీ, కుళ్లిపోయిన బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. బోపనారం వద్ద ఓ ఆటోలో తాండూరుకు తరలిస్తున్న సుమారు 4 క్వింటాళ్ల నిషిద్ధ బెల్లాన్ని టాస్క్‌ఫోర్స్ బృందం పట్టుకుంది. ఈ సందర్భంగా ఆటోలో ఉన్న చంద్ పాషా, డ్రైవర్ మొహమ్మద్ కుతుబొద్దీన్లను నిలదీసి విచారించగా, వారి దుకాణంలో కూడా భారీగా కల్తీ బెల్లం నిల్వలు ఉన్నట్లు బయటపడింది. వారి సమాచారం మేరకు దుకాణంలో సోదాలు చేయగా, అక్కడ నిల్వ ఉంచిన బెల్లాన్ని గుర్తించారు. ఆటోలోని బెల్లంతో పాటు దుకాణంలోని నిల్వలను కలిపి మొత్తం 7,500 కిలోల కల్తీ, కుళ్లిపోయిన బెల్లాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సరుకును బంట్వారం పోలీస్ స్టేషన్‌కు తరలించి, బాధ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ కల్తీ పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన పరిగి ఎమ్మెల్యే



ఇది కద నిజం: వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ తో కలిసి లబ్ధిదారులకు డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలి: కౌన్సిలర్ ఎండి ఏజాజ్



ఇది కద నిజం,పరిగి:

భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టిన సమరయోధుల త్యాగాలు అమూల్యమైనవని, వారి ఆశయాల స్ఫూర్తితోనే ప్రగతి పథంలో ముందుకు సాగాలని పరిగి 11వ వార్డు కౌన్సిలర్ ఎండి ఏజాజ్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఎండి ఏజాజ్ మాట్లాడుతూ మనకు స్వేచ్ఛాయుతమైన సమాజాన్ని ప్రసాదించిన అమరవీరుల త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని వారు చూపిన బాటలో నడుస్తూ సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల కార్యక్రమంలో 'ఇది కద నిజం' పత్రిక ప్రతినిధి లక్ష్మణ్, యువ నాయకులు అనిల్, నాగరాజులతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.